LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...

ఆగస్ట్ 2017

## జీవితాల పునరావాసానికి అంకితబద్ధమైన కృషి





చిన్నారి దుబ్బోలు కల్యాణి భవిష్యత్తు గురించి, ఆమె ప్రత్యేక అవసరాలను తీర్చడానికి అవసరమైన తమ పరిమిత వనరులగురించిన ఆందోళనతో ఆమె తల్లిదండ్రులు ఆమె మరణం కోసం ప్రార్ధించేవారు. పాపకు దృష్టి లోపమున్నది, పెరుగుదలలో జాప్యాలున్నాయి. రోజువారీ కూలీలైన ఆ కుటుంబానికి ఆమె ఒక పెనుభారమయింది. ఇంటింటి సర్వేలో కళ్యాణిని గుర్తించి, ఆదిలాబాద్ జిల్లా ముధోల్‌లోని సంస్థ ద్వితీయశ్రేణి కేంద్రానికి, తరువాత హైదరాబాద్ ప్రాంగణానికి ఆమెను తీసుకువచ్చారు. ఆమెది చికిత్సచేయలేని అంధత్వం. తొలిదశ సహాయసేవలకై కళ్యాణిని దృష్టి పునరావాస కేంద్రానికి పంపారు. తదుపరి చికిత్స ప్రస్తుతం ఇటువంటి కేసులను నిర్వహించగల సామర్ధ్యమున్న ముధోలు ద్వితీయశ్రేణి కేంద్రంలో ఇవ్వబడుతుంది. ఆమె ప్రత్యేక అవసరాలను తీర్చడానికి కళ్యాణికి, ఆమె తల్లికి ఇచ్చిన శిక్షణ కేవలం క్షేత్ర సహాయకులు మరియు ముధోలులోని బృందం నిరంతర, అంకితబద్ధమైన కృషి ఫలితమే! శిక్షణతో సంతోషిస్తున్న తల్లిదండ్రులు తమ పాపకు ఒక మెరుగైన భవిష్యత్తుపట్ల ఆశాజనకంగా ఉన్నారు.



"ఎల్విపిఇఐలో నా పీడియాట్రిక్ ఫెల్లోషిప్ కొనసాగించేందుకు దొరికిన అవకాశానికి నేను కృతజ్ఞురాలిని. ఇది ఒక అమోఘమైన శిక్షణానుభవం. మా దేశంలో బాల్య జన్మసిద్ధ శుక్లం ఒక పెద్ద సమస్య. నాణ్యమైన నేత్ర సంరక్షణ అందుబాటులో లేదు. మంగోలియాలోని నా స్వస్థలంలో నేను పనిచేసే ఆసుపత్రిలో శుక్లాల శస్త్రచికిత్సకై ఒక కొత్త ఫాకో మిషన్ మరియు ఆధునిక పరికరాలు ఉన్నాయి. నేను గడించిన అనుభవంతో అన్ని రకాల బాల్య శుక్లాల కేసులకు చికిత్స చేయగలనని ఇప్పుడు నాకు నమ్మకమున్నది. మెల్లకన్ను కేసులు, అత్యాధునిక శస్త్రచికిత్సా పద్ధతులను చూడగల అవకాశం కూడా నాకు లభించింది. డా సుభద్రా జలాలీ మరియు డా తపస్ రంజన్ పధి రేటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీని తొలిదశలో గుర్తించడం, నిర్వహించడం నాకు నేర్పించారు. నా దేశంలో ఆర్వోపి కేసులకు చికిత్స చేయడానికి నేను ఎదురుచూస్తున్నాను. నాకు శిక్షణనిచ్చి, తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను మరియు అనుభవాలను నాతో పంచుకున్న డా రమేష్ కేకున్నయ, డా ప్రీతి పాటిల్ ఛబ్లానీ, డా అక్షయ్ బడకెరే, డా వివేక్ వర్కాడ్ మరియు ఫెల్లోలు, ఆప్టోమెట్రిస్టులు, నర్సులు, పీడియాట్రిక్ బృందానికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను."

**మురత్ షంసియా**

పీడియాట్రిక్ ఆఫ్తల్మాలజిస్ట్, నేషనల్ సెంటర్ ఫర్ మెటర్నల్ అండ్ ఛైల్డ్ హెల్త్

ఉలాన్ బాతర్, మంగోలియా

*షంసియా ఎల్విపిఇఐలో జూన్ 2017లో పదిహేను నెలల పీడియాట్రిక్ ఫెల్లోషిప్ పూర్తిచేసారు.*